# ఉత్తమ నర్సింగ్ కళాశాలగా అవార్డు
## విద్యార్థుల బెస్ట్ భవిష్యత్తుకు సపోర్టు

- 2014 వరల్డ్‌వైడ్ అచీవర్స్ సమీక్షలో బెస్ట్ కాలేజీగా ఎన్నికైన నారాయణ.
- జాతీయ, అంతర్జాతీయ సమీక్షలకు వేదికైన నర్సింగ్ కళాశాల.

భారతదేశంలోని మొదటి పది అత్యుత్తమ నర్సింగ్ కళాశాలలో నారాయణ నర్సింగ్ కళాశాల స్థానాలలో ప్రతి సంవత్సరం 2 నుండి 9 స్థానాలు నారాయణ నర్సింగ్ కళాశాల కైవసం చేసుకుంటుందని, అంతేకాక అత్యధిక డిస్టింక్షన్‌లు సాధించి డా॥ ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎస్సీ నర్సింగ్ విద్యార్థులు



ఒకటిగా నిలచి ఘనతను సాధించింది. రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి వర్యులు, నారాయణ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ డా॥ పొంగూరు నారాయణ గారు 2002లో ఈ నర్సింగ్ కళాశాలను బీఎస్సీ నర్సింగ్ కోర్సుతో 40 సీట్లతో ప్రారంభించడం జరిగింది. అనంతరం బీఎస్సీ నర్సింగ్ 100 సీట్లు, జీఎన్ఎం 40 సీట్లు, ఎంఎస్సీ నర్సింగ్ 30 సీట్లు, పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ 30 మరియు 7 పోస్ట్ బేసిక్ డిప్లొమా కోర్సులు 70 సీట్లతో అంచెలంచెలుగా ఎదిగింది.

ఈ సందర్భంగా నారాయణ నర్సింగ్ కళాశాలల డీన్ డా॥ ఎస్. ఇందర గారు మాట్లాడుతూ డా॥ ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ ఫలితాలలో UG, P.G లలో మొదటి 10 మూడు బంగారు పతకాలు సాధించి నారాయణ నర్సింగ్ కళాశాల సత్తా చాటారని, ఒక్క చదువులోనే కాకుండా Sports, NSS, Student Nursses Association వంటి కార్యక్రమాలలో ను, రీసెర్చ్ పేపర్స్ మరియు ప్రాజెక్ట్ వనులలోనూ తమ ప్రతిభను చాటుతున్నారని, నారాయణ నర్సింగ్ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలతో, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన జరుగుతుందని, సాదారణ బోధనా పద్ధతులు కాకుండా గ్రూప్ డిస్కషన్స్, క్విజ్ కాంపిటేషన్స్, బ్రెయిన్ స్టోమింగ్ చర్చలు, ప్యానల్ చర్చలు వంటి విధానాలతో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కళాశాలలోని అధ్యాపక బృందం రీసెర్చ్ పేపర్స్ మరియు ఆర్టికల్స్ ను వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించడం జరిగిందని, ఇక్కడ చదివిన ఎంతో మంది విద్యార్థులకు విదేశాల్లోనూ, గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించారని తెలిపారు.

నారాయణ నర్సింగ్ కళాశాల 2014లో ఉత్తమ కళాశాలగా అవార్డు పొందిందని, పలు జాతీయ అంతర్జాతీయ నర్సింగ్ సమావేశాలను నారాయణ నర్సింగ్ కళాశాలలో నిర్వహించామని, ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలలో కలిపి ఉన్న మొత్తం 200 నర్సింగ్ కళాశాలల్లో 2014 లో వరల్డ్ వైడ్ అచ్చీవర్స్ జరిపిన సమీక్షలో బెస్ట్ కాలేజిగా నిలిచిందని, ఇప్పుడు 2017లో దేశంలోని 1700 నర్సింగ్ కళాశాలలో నారాయణ నర్సింగ్ కళాశాల మొదటి పదిస్థానాలలో ఒకటిగా నిలిచిందని, ఈ ఘనత సాధించడంలో సహకారాన్ని అందించిన నారాయణ గారికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ హెచ్. రాజేశ్వరి, బి. వనజ కుమారి, ప్రిన్సిపల్ వి. జయంతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నోటి పరిశుభ్రతపై సంపూర్ణ అవగాహన

దంత వైద్యానికి సంబంధించి పంటి చిగుళ్ల వ్యాధుల విభాగానికి ఆద్యుడైన డా॥ శాంక్వల్కర్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశం అంతటా "నోటి పరిశుభ్రత దినోత్సవం" గా జరుపుకుంటారు.



ఈ సందర్భంగా నారాయణ డెంటల్ కాలేజి వారు సమాజంలో నోటి ఆరోగ్యం పై అవగాహన మరియు ఆవశ్యకతను కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నో కార్యక్రమాలను వివిధ ప్రదేశాలలో "DON'T RUSH WHILE BRUSH" అనే నినాదంతో నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని నారాయణ డెంటల్ కాలేజి ప్రిన్సిపాల్ డా॥ అజయ్ రెజినాల్డ్ గారు మరియు అకడమిక్ డీన్ డా॥ శివకుమార్ గారు, చిగుళ్ల వ్యాధుల చికిత్సా విభాగాధిపతి డా॥ విజయ్ కుమార్ చావా గారు, వైద్య సిబ్బంది మరియు విద్యార్థులు కలసి ప్రారంభించారు. "నోటి ఆరోగ్యము"నకు సంబంధించిన కరపత్రాలను వివిధ జన సంచారం ఉండే ప్రదేశాలలో పంపిణీ చేశారు. వైద్యశాలకు వచ్చిన రోగులకు నోటి పరిశుభ్రతకు సంబంధించిన నమూనాలను పంపిణీ చేసారు. రోగులు వేచియుండు ప్రదేశమునందు నోటి పరిశుభ్రత పై అవగాహనకు సంబంధించిన దృశ్య రూపాన్ని, చూపడం, దంత విద్యార్థులకు నోటి పరిశుభ్రతకు సంబంధించి వ్యాసరచన, పెన్సిల్ స్కెచ్, ప్రశ్నవినోదం, మొదలైన కార్యక్రమాలని నిర్వహించి వారికి బహుమతులు, ధృవపత్రాలను అందించారు.




## కిడ్నీ సమస్యల ముప్పు తప్పించే వైద్యులు
## లాప్రోస్కోపిక్ సేవలందించడంలో విశిష్టుడు



స్వాగతం

Dr. N. MALLIKARJUNA REDDY
M.S., M.Ch., D.N.B.,
FEBU (UROLOGY)

నెల్లూరు జిల్లా ప్రజలకు ఆత్మీయుడు...
కిడ్నీట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ, చిన్న పిల్లల మూత్రనాళ
సమస్యలను నివారించడంలో సమర్ధుడు...
యూరో లాప్రోస్కోప్ విదానం ద్వారా
కిడ్నిలో రాళ్ళను తొలగించుట మరియు
కిడ్నీ సంబంధిత వ్యాధులకు చికిత్సలందించడంలో
2 దశాబ్దాల అనుభవం గడించిన వైద్య నిపుణులు
డా॥ N. మల్లిఖార్జున రెడ్డి గారి
M.S., M.Ch., D.N.B., FEBU (UROLOGY)

ఆత్మీయ వైద్య సేవలు ఇక నుండి
నారాయణ హాస్పిటల్ నందు
అందుబాటులో ఉంటాయని
తెలియజేస్తూ... వారికి
హార్ధిక స్వాగతం

నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాలెం, నెల్లూరు
ఫోన్: 0861-2355511


## కొత్త బలగం...!

వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధి గ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిలిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..



డా॥ ఎన్. మల్లిఖార్జున రెడ్డి
మూత్రకోశ, మూత్రనాళ వ్యాధుల చికిత్సా నిపుణులు, యూరాలజీ విభాగం



డా॥ వి. వెంకటశేషమ్మ
మానసిక వ్యాధుల చికిత్సా నిపుణులు
సైకియాట్రిస్ట్ విభాగం



డా॥ ఎన్. విష్ణు వర్ధన్
కీళ్ళు - ఎముకల చికిత్సా విభాగం



డా॥ జె. అపర్ణ
జనరల్ ఫిజీషియన్

# మెడనొప్పి నివారణకు సూచనలు

- ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా జరిగిన ఉచిత వైద్య శిబిరం
- న్యూరో సమస్యలపై విశ్లేషనాత్మక వివరణలు అవసరమైన వారికి చికిత్సలు

ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా నారాయణ హాస్పిటల్ వారు వెన్నెముక చెకప్ క్యాంప్‌ను సూపర్ స్పెషాలిటీ బ్లాక్ మొదటి అంతస్తులోని న్యూరో సర్జరీ విభాగంలో నిర్వహించారు.

ఈ శిబిరంలో మెడనొప్పి, నొప్పి మెడ నుంచి చేతి వరకు పాకడం, కూర్చోవడంలో మరియు నడవడంలో ఇబ్బంది కలగడం, కాళ్లు, చేతులు చచ్చుబడటం, వెన్నెముక వంకరగా ఉండడం, నడుము నొప్పి కాలుకు పాకడం, నయాటికా, కాళ్లు చేతులు తిమ్మిర్లు, పక్షవాతం తదితర సమస్యలతో బాధపడేవారు ఈ శిబిరంలో పాల్గొని సుమారు రూ॥500 విలువగల డాక్టర్ కన్సల్టేషన్, X-Ray, CBP, ESR పరీక్షలు ఉచితంగా పొందారు, అలాగే ఈ శిబిరంలో పాల్గొనిన వారికి రూ॥ 5500 విలువ గల MRI స్కాన్ కేవలం రూ॥ 2500 కు చేశారు. ఇన్ పేషంట్‌గా చేరి ఆపరేషన్ అవసరమైన వారికి పూర్తి బిల్లులో 50% రాయితీ, ప్రత్యేక పరీక్షలపై 15% రాయితీ అందించినట్లు తెలుపుతూ నెల్లూరు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాం సతీష్ తెలిపారు. ఇలాంటి విలువైన సేవలు ప్రత్యేక రాయితీ పై అందించి అందరికి అందుబాటులో ఉంచడమే నారాయణ హాస్పిటల్ ధ్యేయమని సీఈవో డా॥ విజయమోహన్‌రెడ్డి తెలిపారు. న్యూరో సర్జన్లు డా॥ జి. విద్యాసాగర్, డా॥ అమిత్ అగర్వాల్, డా॥ సాయికిరణ్‌లు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అత్యంత అధునాతన యంత్రపరికరాలు నారాయణ లో అందుబాటులో ఉన్నందున క్లిష్టమైన శస్త్రచికిత్సలను సైతం విజయవం తంగా చేయగల్గు తున్నామని, ఆపరేషన్ అవసరమైన వారికి ఈ శిబిరం ద్వారా ప్రత్యేక రాయితీ అందించామని తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్‌రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకోసం...

## గత కొన్ని సంవత్సరాలుగా నారాయణ డెంటల్ కాలేజి విభాగం చేయూత



ప్రపంచ ఆరోగ్య సంస్థ చేత గుర్తించబడిన "ప్రపంచ వృద్ధుల దినోత్సవం" కార్యక్రమాన్ని పురస్కరించుకుని "ఇండియన్ ప్రోస్తోడోంటిక్ సొసైటీ" వారు సమాజానికి చేరువకావడం" (Community Out Reaching Program) అనే నినాదంతో ఎన్నో సంవత్సరములుగా కార్యక్రమాలని నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణ డెంటల్ కాలేజి కట్టుడుపళ్ల విభాగం (Department of Prosthodontics) సంబంధించిన బోధనా సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిబద్ధతతో కొన్ని సంవత్సరాలుగా వృద్ధుల కొరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆ వృద్ధులకు ఉచితంగా కట్టుడుపళ్లను కూడా అందించారు. దీనికి సంబంధించి ఎన్నో డెంటల్ క్యాంపులు గ్రామీణ ప్రాంతంలో నిర్వహించి 35 మంది పూర్తి కట్టుడు పళ్లకు అర్హులైన వృద్ధులను ఎంపిక చేశారు. అక్టోబర్ 5వ తేది నాడు 31 మందికి కట్టుడు పళ్లను ఉచితంగా అమర్చే కార్యక్రమం కూడా జరిగింది.



# ప్రశ్న - సమాధానం

జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం సన్నగిల్లి... ఇటీవలి సంఘటనలు, విషయాలను గుర్తు తెచ్చుకోవలేకపోవడమే అల్జీమర్స్ వ్యాధి లక్షణం. "అల్జీమర్స్" అంటే మెదడులో కణాలు చనిపోతుండడం వలన వచ్చే నాడీ సంబంధిత వ్యాధి ఇది వంశపారంపర్యంగా వచ్చే అవకాశాలు వున్నాయి. గతంలో 60 సంవత్సరములుపైన వ్యక్తులలోనే కనిపించే ఈ వ్యాధి ప్రస్తుతం మధ్యవయస్కులలోనూ కన్పిస్తుంది. దీనిని ప్రారంభంలోనే గుర్తిస్తే... కుటుంబ సభ్యుల సహకారం, మందులు, వైద్యుల సూచనలు వలన వ్యాధి లక్షణాలు పెరగకుండా... జీవనంలో నాణ్యత తగ్గకుండా చూడవచ్చు.



డా॥ ఎస్.ఎస్.సంపత్‌కుమార్
ప్రొఫెసర్, న్యూరాలజి విభాగం
నారాయణ హాస్పిటల్

ప్ర : డిమెన్షియా (మతిభ్రంశం) అంటే ఏమిటి?

జ : డిమెన్షియా (మతిభ్రంశం) అనేది మానసిక శక్యతలు, ప్రత్యేకించి జ్ఞాపకశక్తి తగ్గిపోయే ఒక స్థితి. ఒక వ్యక్తికి తను సామాన్యంగా చేస్తున్న పనులలో సమస్యలు రావడం జరుగుతుంది, ఉదాహరణకు చెక్కుబుక్కు పెట్టడం, కారుని సురక్షితంగా నడపడం, లేదా భోజనం గురించి ప్లాను చేసుకోవడం వంటివి. అతను లేదా ఆమె సరైన పదాలను వెతుక్కోవడం తరచూ కష్టమవుతూ ఉంటుంది మరియు చాలా పనులు ఒకేసారి చెబితే తికమక చెందుతారు. మతిభ్రంశం ఉన్న వ్యక్తియొక్క వ్యక్తిత్వం కూడా మారవచ్చు. అతను దూకుడుగాను, పారనాయిడ్‌గాను లేదా వ్యాకులతని చెందడంగానీ జరగవచ్చు.

ప్ర : అల్జైమర్స్ వ్యాధి అంటే ఏమిటి ?

జ : ఇది ఎందుకు జరుగుతుందో మనకి తెలియదు. కానీ మెదడులోని కొన్ని కణాలు పనిచెయ్యడం మానేసి, చివరికి చనిపోతాయి. ఈ కణాలు జ్ఞాపకశక్తికి, భాషకి మరియు ఇతర ఆలోచనలు చేసే పనులకి కావలసిన ముఖ్యమైన రసాయనాలను (అసిటైల్‌కోలిన్ మరియు ఇతరాలు) ఉత్పన్నం చేస్తాయి. ఈ రసాయనాలు తక్కువ అవుతున్న కొద్దీ, ఒక వ్యక్తికి గుర్తుంచుకునే మరియు స్పష్టంగా ఆలోచించగలిగే శక్యతలు కూడా తక్కువ అవుతాయి. అల్జైమర్స్ వ్యాధి ఉన్నట్టుండి ఒక వ్యక్తిపైన మరియు అతని కుటుంబం పైన వ్యాపిస్తుంది. ఎందుకంటే అది క్రమేపి ఏళ్లకొద్దీ వికటిస్తూ పోతుంది, ఈ మార్పులు కనబడడం మొదలెడుతాయి. కొన్నేళ్లకి (సాధారణంగా 5-8 ఏళ్లకి) ఇది ఎంత వరకు పురోగమిస్తుందంటే ఆ వ్యక్తి తన ప్రాధమిక అవసరాలను కూడా పట్టించుకోవడం మానేస్తాడు.

ప్ర : డాక్టర్‌కి చూపించడం వలన ఏమైనా ప్రయోజనం ఉంటుందా ?

జ : మదింపు (మూల్యనిర్ధారణ) చేసుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటిది, మతిభ్రంశం మరియు తికమకలకి అనేక ఇతర కారణాలు ఉంటాయి, వీటిని సులువుగానే చికిత్స చెయ్యువచ్చు. తికమక ఉన్న వ్యక్తులు మందులని మార్చగానే లేదా ఆ జబ్బుకి చికిత్స చెయ్యగానే మామూలు స్థితికి వస్తారు. రెండోది అల్జైమర్స్ వ్యాధికి లభ్యమౌతున్న కొత్త చికిత్సలు ఈ లక్షణాలను మెరుగుపరచి, వ్యాధి పురోగమించడాన్ని తక్కువ చేస్తాయని తెలుస్తోంది. మూడవది, సమాచారం, మీ డాక్టరుగారు సపోర్టు గ్రూపులు మరియు ఇంటివద్ద ఇతర సాయనికై సామాజిక వనరులకి మిమ్మల్ని రెఫర్ చెయ్యొచ్చు.

ప్ర : మా ఆత్మీయులని డాక్టరు దగ్గరకి వెళ్లమని నేనెలా ఒప్పించగలను ?

జ : తరచూ మీ ఆత్మీయులకి తమలో ఏదో లోపం ఉందని అప్పటికే తెలిసి ఉంటుంది మరియు భయపడుతూ ఉండవచ్చు. చాలా వాటికి చికిత్స చెయ్యవచ్చని మరియు అల్జైమర్స్ వ్యాధికి కూడా కొత్త మందులు లభ్యమౌతున్నాయని వారికి నొక్కి చెప్పడం వల్ల ప్రయోజనం ఉంటుంది.

ప్ర : మా ఆత్మీయులు పని మానెయ్యాలని లేదా పని చెయ్యకూడదని లేదా డ్రైవ్ చేయ్యకూడదని లేదా ఒంటరిగా నివసించకూడదని నాకెలా తెలుస్తుంది ?

జ : ఇవి చాలా కఠినమైన ప్రశ్నలు, వీటికి జవాబులని డాక్టరుగారు లేదా ఇతర స్పెషలిస్టులు (నిపుణులు) ఇవ్వగలరు. సాధారణంగా మీ ఆత్మీయులకి లేదా ఇతరులకి సంభావ్యమయ్యే ప్రమాద పరిస్థితి, కొన్ని రకాల కార్యకలాపాలను ఆపేసేందుకు మనల్ని ప్రోద్భలం చెయ్యవచ్చు. డాక్టరు అటువంటి జీవితంలో మార్పుల వంటి ప్రధానమైన విషయాల గురించి సిఫార్సు చేసేటప్పుడు మీరు గమనించిన వాటిపై ఆధారపడి మీ ఆందోళనలకు మద్దతునిచ్చేందుకు తోడ్పడతారు.

ప్ర : ఒక కేర్‌గివర్ (సంరక్షకుని)గా నేను ఇంకా ఏం చెయ్యగలను ?

జ : మతిభ్రంశం కలిగిన వ్యక్తి బాగోగులు చూసేందుకు మీరు చాలా ముఖ్యమైన వారు, అందుచేత ముందు మీరు మీ బాగోగులని చూసుకోవాలి, ఇలా బాగోగులు చూసుకునేవారు లేదా సంరక్షకులు చాలా వ్యాకులత పొందవచ్చు మరియు తరచూ జబ్బు పడవచ్చు, ఎందుకంటే వారు తమ ఆరోగ్య అవసరాలను నిర్లక్ష్యం చేస్తున్నారు కాబట్టి. మీరు బాగోగులు చూడడం కొంతకాలం మానెయ్యాలి. మీకు ఇంటివద్ద సాయం లభించాలి, మీరు బాగా తినాలి, నిద్రపోవాలి, క్రమబద్ధంగా వ్యాయామం చెయ్యాలి, కోపం, దోషం చేసిన అనుభూతుల నుండి మీరు మిమ్మల్ని క్షమించుకోవాలి. ఇక్కడే ఒక సపోర్ట్ గ్రూపు మీకు క్లిష్టమైన సమయాలలో సాయపడవచ్చు.

అల్జైమర్స్ వ్యాధికి పది హెచ్చరిక చిహ్నాలు : 1. జ్ఞాపకశక్తి పోవడం, 2. పరిచయం ఉన్న పనులు చెయ్యడంలో కష్టాలు, 3. భాషతో సమస్యలు, 4. సమయం, స్థలం గురించి స్థితిభ్రాంతి (తికమక), 5. విచక్షణ బాగులేకపోవడం లేదా తగ్గిపోవడం, 6. అపురూపమైన ఆలోచనలలో సమస్యలు, 7. పెట్టిన వస్తువులు మర్చిపోవడం, 8. మూడ్‌లోను, ప్రవర్తనలోను మార్పులు, 9. వ్యక్తిత్వంలో మార్పులు, 10. చొరవతీసుకుని చెయ్యడం అన్నది కోల్పోవడం.



# హార్మోన్ల హెచ్చు తగ్గుల ప్రభావమే అలర్జి

తెలుసుకుందాం..!



డా॥ టి. సునంద
ఎండో క్రైనాలజిస్ట్
ఎండోక్రైనాలజి విభాగం
నారాయణ హాస్పిటల్

*ప్రకృతినుంచి దూరంగా పోతున్న కొద్ది అలర్జీలు ఎక్కువ అవుతున్నాయి. శుఖంగా జీవించ దానికి సౌకర్యాలు పెంచుకుంటూ పోతున్నాం కానీ అదే స్థాయిలో అలర్జీలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం మనిషిని పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యలలో అలర్జీలదే ప్రధమ స్థానం. మారిపోతున్న జీవన శైలి, ఆహార అలవాట్లు, వీటన్నింటికంటే పెరిగిపోతున్న కాలుష్యం వంటివన్నీ ఇందుకు తోడ్పడుతున్నాయి. వాస్తవానికి అలర్జీలకు చికిత్స ఉంది. క్రమం తప్పకుండా వాడితే వీటిని ఉధృతం కాకుండా చూసుకోవచ్చు... పూర్తిగా నియంత్రణలో ఉంచుకో వచ్చు. కావలసిందల్లా ఆయా వ్యక్తులకు వీటిపై పూర్తి అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరం.*

బాల్యం నుండి వృద్ధాప్యం వరకు ప్రకృతి పరంగా జరగాల్సిన శారీరక, మానసిక మార్పులకు తోడ్పడుతూ రకరకాల జీవక్రియలను, అవయవాలను సంకేతాల ద్వారా శరీరంలోని హార్మోన్లు క్రమబద్ధీకరిస్తాయి. అయితే శారీరక, మానసిక అవలంబనలో ఒడిదుడుకల వల్ల హార్మోన్లు అసమతుల్యతకు గురవుతుంటాయి. శరీర రోగ నిరోధక వ్యవస్థ సంయోగంతో నడిచే హార్మోన్లు ఎటువంటి అసమతుల్యత గురైనా ప్రతిస్పందన చర్యలతో రోగనిరోధక వ్యవస్థ కూడా ఇబ్బందులకు గురిచేస్తాయి. దాని పర్యావసానంగా ఏర్పడేవే అలర్జీలు.

**ముఖ్య లక్షణాలు :**

### బాల్యంలో

పుట్టిన పిల్లల్లో తల్లికి చెందిన ఈస్ట్రోజన్ హార్మోన్ అసమతుల్యత కారణంగా దద్దుర్లు, జలుబు, దగ్గు, రకరకాల చర్మ సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా రొమ్ము పరిమాణం పెరగటం, యోని భాగం ఇన్‌ఫెక్షన్ బారిన పడటం జరగవచ్చు. వయస్సు పెరుగుతున్న కొద్దీ సరైన చికిత్స లేకపోవడం వలన తరచూ జ్వరం, జలుబు, దగ్గు, ఆయాసం మొదలైన ఇన్‌ఫెక్షన్లతో సతమతమౌతారు. తామర, గజ్జి, సొరియాసిస్ వంటి చర్మ సమస్యలకు గురయ్యే అవకాశం ఉంటుంది.

### యవ్వనంలో

చాలా మంది పిల్లల్లో యవ్వన దశలో జరిగే హార్మోన్ల అసమతుల్యత కారణంగా మగపిల్లల్లో రొమ్ము పరిమాణం పెరగటం, మీసాలు, గడ్డాలు, జనన అవయువాలు త్వరగా అభివృద్ధి చెందడం, ఆడపిల్లల్లో నెలసరి త్వరగా మొదలవటం లేదా ఆలస్యంగా మొదలవడం, నెలసరి సమస్యలు, తెల్లబట్ట వంటివి కనిపించవచ్చు. జుట్టురాలటం, సైనసైటిస్, టాన్సిల్స్, అడినాయిడ్‌ల ఇన్‌ఫెక్షన్, చర్మ సమస్యలు ముఖ్య సంకేతాలుగా పరిగణించవచ్చు. అవగాహన లేక సరైన చికిత్స తీసుకోకపోవడం వలన యవ్వనంలో థైరాయిడ్ సమస్యలు, దయాబెటిస్, ఒబేసిటీ, సొరియాసిస్ వంటి వ్యాధులకు గురికావచ్చు. జ్ఞాపకశక్తి తగ్గటం, ఏకాగ్రత లోపాలు, ఆందోళన, సున్నితమైన మనస్తత్వం కనిపించవచ్చు.

### మధ్యవయస్కులలో

అలర్జీల ప్రభావం వలన సైనస్ తలనొప్పి, దీర్ఘకాలిక సైనస్ ఇన్‌ఫెక్షన్, ఆస్తమా లేదా బ్రాంకైటిస్, గ్యాస్ట్రిక్ సమస్యలు, తినే ఆహారం జీర్ణం కాకపోవడం, విరేచన సమస్యలు, ఎగ్జిమా, అర్టికేరియా వంటి చర్మ సమస్యలు మొదలు కావచ్చు. దీర్ఘకాలిక అలర్జీల ప్రభావంతో ఆర్థరైటిస్, స్పాండిలైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటివి తలెత్తవచ్చు. స్త్రీలలో పిసిఓడి, ఫైబ్రాయిడ్ సమస్యలు, పురుషులలో వీర్యకణాల సమస్యలు తర్వాత సంతానలేమి సమస్యలు ఎదురుకావచ్చు.

### వృద్ధాప్యంలో

స్త్రీలలో నెలసరి ఆగిపోయే సమయంలో పిగ్‌మెంటేషన్ మొదలైన చర్మ సమస్యలు, ఎముకలు మెత్తబడి ఆస్టియోపొరోసిస్ లాంటివి మొదలు కావడం, ఈస్ట్రోజన్ హార్మోన్ అసమతుల్యత ప్రభావంగా పేర్కొనవచ్చు. పురుషులలో ప్రొస్టేట్ సమస్యలు, కీళ్లనొప్పులు మొదలైనవి హార్మోన్, అలర్జీల సంయోగ ప్రభావం వలన మొదలవుతున్నట్లు శాస్త్రీయంగా పరిశోధనల్లో వెల్లడయింది.

### ప్రేరేపకాలు

చిన్నపిల్లల్లో రకరకాల మందుల దుష్ప్రభావాలు, పిల్లలను వారి పేరంట్స్ అతిగా నియంత్రించడం, పదిమందిలో తిట్టడం, దీంతో పిల్లల్లో ఆందోళకు గురవడం వలన కూడా రకరకాల అలర్జీల రూపంలో బయట పడవచ్చు. అంతేగాక మానసిక ఒత్తిడి, దీర్ఘకాలిక వ్యాధులు, పాశ్చాత్య దేశాల ఆహారపు అలవాట్లు, కృత్రిమ ఆహారం, పౌష్టికాహార లోపాలు, పని ఒత్తిడి, తగినంత శారీరక శ్రమ



లేకపోవడం, నిద్రలేమి, సొంతవైద్యం లాంటివి కూడా ముఖ్య ప్రేరేపకాలుగా గుర్తించవచ్చు.

### నిర్ధారణ పరీక్షలు

ప్రారంభ దశలో లక్షణాలను గుర్తించడం చాలా సులభం ఈఎస్ఆర్, సిబీపి, ఐఓఈ, ఇసినోఫిల్ కౌంట్, సిఆర్‌పిఆర్ వంటి పరీక్షలు, వీటితో పాటు టిఎస్‌హెచ్, టి3, టి4, ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్, టెస్టోస్టిరాన్ వంటి హార్మోన్ల పరీక్షల ద్వారా రెండింటికి గల సంబంధం తెలుసుకోవచ్చు. హార్మోన్ల సమస్య ఉన్నట్లయితే వెంటనే దగ్గర్లోని ఎండోక్రైనాలజిస్ట్‌ను సంప్రదించాలి.

# నారాయణ - మిచిగన్‌ల ఆరోగ్య ఒప్పందం... ప్రతిష్టాత్మక న్యూరో సేవలకిది సంకేతం

## పక్షవాత సమస్యల సమూల పరిష్కారం

– డా॥ రమేష్ మాధవన్

బ్రెయిన్‌స్ట్రోక్ (పక్షవాతం) కు అమెరికాలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన "మిచిగన్ (స్ట్రోక్) సెంటర్" తో "నారాయణ" న్యూరో విభాగము వైద్య చికిత్సలకై ఒక ప్రత్యేక అవగాహన కుదుర్చుకుందని మిచిగన్ స్ట్రోక్ సెంటర్ అధినేత డా॥ రమేష్ మాధవన్ గారు తెలిపారు. అక్టోబర్ 29వ తేది ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా నారాయణ హాస్పిటల్ న్యూరాలజి ప్రొఫెసర్ డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో డా॥ రమేష్ మాధవన్ గారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో బ్రెయిన్‌స్ట్రోక్ వైద్య చికిత్సలో అత్యంత అధునాతన వైద్య ప్రమాణాలతో నారాయణ న్యూరో విభాగము సేవలందిస్తుందని, ఇక్కడ స్ట్రోక్ యూనిట్ కానీ, అత్యంత అధునాతన 3 టెస్లా MRI, డాప్లర్ స్కాన్ మరియు డా॥ సంపత్ కుమార్ నేతృత్వంలో వైద్య బృందం 24×7 వైద్య సేవలందిస్తుందని తెలిపారు. అందుకే తమ మిచిగన్ స్ట్రోక్ సెంటర్ ద్వారా టెలిస్ట్రోక్ మేనేజ్‌మెంట్, బ్రెయిన్ స్ట్రోక్‌కు సంబంధించిన నాణ్యతా, నైపుణ్యాల కార్యకలాపాలు, బ్రెయిన్ స్ట్రోక్ రోగులకు వేగవంతమైన చికిత్సలు, పక్షవాత గ్రస్తులకు, మెదడు దమనులకు యాంజి యోప్లాస్టీ మరియు స్టెంట్స్ వేయడంతోపాటు బ్రెయన్‌స్ట్రోక్ పేషంట్లకు మెదడు బైపాస్ సర్జరీ వంటి ఆధునిక విధానాలను ఈ ఒప్పందంలో ఉంటాయన్నారు.




## ప్రపంచ స్థాయి వైద్యానికి మార్గం సరళం చేసిన న్యూరో విభాగం

– డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్

మిచిగన్ స్ట్రోక్ సెంటర్ – అమెరికాతో బ్రెయిన్ స్ట్రోక్ వైద్య చికిత్సలకు ఒప్పందం కుదుర్చుకోవడంతో నారాయణ న్యూరో విభాగం ఒక ప్రత్యేకతను సంతరించుకుందని న్యూరాలజి ప్రొఫెసర్ డా॥ సంపత్ కుమార్ అన్నారు. ప్రస్తుతం నారాయణ న్యూరో విభాగం యొక్క బ్రెయిన్ స్ట్రోక్ వైద్య చికిత్సలను డా॥ మాధవన్ గారు పరిశీలించి ఇటువంటి వైద్య సేవలు దేశంలో ఒకటి, రెండు చోట్ల మాత్రమే అందుబాటులో ఉన్నాయని, స్ట్రోక్ వచ్చిన రోగులకు గోల్డన్ అవర్ లో వైద్య చికిత్సలు అందిస్తే రోగి మామూలు స్థితికి రావడం చాలా సులువని, దీని పై అవగాహన లేని కొందరు చెన్నై వంటి నగరాలకు వెళ్లడం ద్వారా ఈ నాలుగు గంటల వ్యవధిలో మెదడుకు తీవ్రమైన నష్టం చేకూరుతుందని తద్వారా జీవితకాలం పక్షవాతంతో రోగి మరియు కుటుంబ సభ్యులు బాధపడవలసివస్తుందని, ప్రపంచ స్ట్రోక్ డే సందర్భంగా మిచిగన్ స్ట్రోక్ సెంటర్ – అమెరికాతో ఒప్పందం వలన బ్రెయిన్ స్ట్రోక్ కు మరింత ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని ఈ ఒప్పందానికి కృషి చేసిన నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా॥ పి. సింధూర గారికి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పునీత్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ గారు, న్యూరాలజిస్టులు డా॥ వేణుగోపాల్ గారు, డా॥ నటరాజ్ గార్లు మరియు ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారు, మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ముందడుగు

- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కమీషనర్ ఢిల్లీరావు
- బారాషాహిద్ భక్తులకు అందించిన ఉచిత వైద్యం



బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ సందర్భంగా నెల్లూరులోని నారాయణ హాస్పిటల్ వారు ఉచిత వైద్యశిబిరంను నిర్వహించారు. ఈ శిబిరంలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించారు. వివిధ ప్రదేశాలనుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం అన్నిరకాల వైద్యసేవలు, బీపి, షుగర్, డాక్టరు గారి కన్సల్టేషన్‌తోపాటు, ఉచితంగా అన్ని రకాల మందులు చికిత్సకు సరిపడా అందించారు.

డీహైడ్రేషన్ వలన, నీటి కలుషితం వలన వాంతులు, విరేచనాలు జరగడం ఇలాంటి సందర్భాలలో చాలా సహజం. అలాంటి వారికోసం ఈ శిబిరంలో ఇన్‌పేషంట్ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచారు. అత్యవసరమైన అన్ని రకాల మందులు, సెలైన్లు ఎక్కించి డీహైడ్రేటెడ్ పేషంట్‌లను కాపాడటం వంటి సదుపాయాలు అందించారు.

ఈ శిబిరాన్ని నెల్లూరు నగర మునిసిపల్ కమీషనర్ శ్రీ ఢిల్లీరావు గారు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. నారాయణ హాస్పిటల్ అందిస్తున్న వైద్యసేవలు, సదుపాయాలు మరియు ప్రత్యేకించి ఉచితంగా పంపిణీ చేస్తున్న అన్ని రకాల మందుల గురించి ప్రశంసించారు. రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తులు ఆరోగ్యంగా, ఆనందంగా, సంతోషంగా దర్గా దర్శనం చేసుకుని వెళ్లేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడిందని కమీషన్ గారు తెలిపారు. ఈ శిబిరాన్ని అన్ని ఏర్పాట్లతో ప్రారంభించి సేవలందించిన నారాయణ హాస్పిటల్ యజమాన్యాన్ని, సిబ్బందిని మరియు



అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారిని, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గారిని ప్రత్యేకంగా అభినందించారు.

## తీరైన ముక్కు రూపం... తీరిన శ్వాస సమస్య భారం

వినీల(35) అనే మహిళ తన ముక్కు వంకరతోపాటు ఎడమవైపు ముక్కు నుంచి గాలి రావటం లేదనే




సమస్యతో నారాయణ హాస్పిటల్ లోని చెవి, ముక్కు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ రమేష్ బాబును సంప్రదించింది.

డాక్టర్ రమేష్ బాబు ఆమెను పరీక్షించి నాజల్ ఎండోస్కోపి, సీటీస్కాన్ పరీక్షలు ద్వారా నిశితంగా పరిశీలించి ముక్కు పెరుగుదలలో అసమానత వలన వచ్చిందని గుర్తించి, ఆపరేషన్ ద్వారా నయం చేయవచ్చునని ఆమెకు తెలపారు. ఆపరేషన్‌కు వినీల అంగీకరించడంతో డాక్టర్ రమేష్ బాబు Septo Rhinoplasty అనే అధునాతన పద్ధతి ద్వారా విజయవంతంగా ఆపరేషన్‌ను నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం ఆమె ముక్కు వంకర సరిఅవటంతో పాటు ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి రాని సమస్య కూడా నయమయిందని డా॥ రమేష్ బాబు గారు తెలిపారు.

హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ మాట్లాడుతూ ఇటువంటి అధునాతన పద్ధతి ద్వారా జరిగే ఆపరేషన్లను నారాయణ హాస్పిటల్ నందు అతి తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నామని, ఇందువలన సామాన్య ప్రజలకు ఆర్థికభారం లేకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని, వైద్య విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అధునాతన పద్ధతుల ద్వారా శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్న చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.

ఆపరేషన్ అనంతరం వినీల మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉన్న తన ముక్కు వంకర మరియు గాలి రాని సమస్యలను అతి తక్కువ ఖర్చుతో నయం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి, ఆపరేషన్ నిర్వహించిన డా॥ రమేష్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్మెట్ల వితరణలో ప్రముఖుల మనోభావం

### గౌరవమైన వృత్తిలో నిపుణులు... గౌరవం పెంచేపనిలో ప్రథముడు

“పరోపకారం ఇదం శరీరం” ఇతరులకు ఉపయోగపడని ఈ జన్మ ఎందుకు అంటారు పెద్దలు. డా॥ విద్యాసాగ్ గారు న్యూరాలజీ నిపుణులుగా రాణిస్తూ - ప్రజాహితం కోరి సొంత నిధులతో పాత్రికేయులకు, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలందించే మెడికల్ ప్రాక్టీషనర్స్‌కు “హెల్మెట్”లు పంపిణీచేసి ఒక మంచి కార్యక్రమానికి చేయూతనిచ్చారు. వృత్తిలో భాగంగా తనకు ఎదురైన ఒక సమస్యకు స్పందిస్తూ... తన దాతృత్వాన్ని చాటారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో కూడా అనేక అవగాహనా కార్యక్రమాలను స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహిస్తూ ప్రమాద స్థాయిలను తగ్గిస్తున్నారు.

ఈ హెచ్చరికలను పెడచెవిన పెట్టినవారు తగిన మూల్యం చెల్లించక తప్పడంలేదు. డాక్టర్ గారిలా మరికొంత మంది తమ తోడ్పాటునందిస్తే ప్రమాదరహిత దిశగా అడుగులు వేయొచ్చు.

- సి.హెచ్. పెంచలరెడ్డి

ఒ.ఎస్.డి., మున్సిపల్ శాఖ - ఆంధ్రప్రదేశ్

### మీ చేయూతకిది ఆరంభం... సాగాలి కలకాలం మీ సహకారం

ఉద్యోగరీతా వ్యవసాయపనులు నిమిత్తం రోజులో ముప్పావు భాగం ద్విచక్రవాహనంపై ప్రయాణం సాగిస్తున్న నేటి సమాజంలో... నిబంధనలు ఉల్లంఘించడం, భద్రతను పాటించకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితులలో కొంతైనా మార్పు రావాలనే ఆశయంతో న్యూరాలజీ నిపుణులైన డా॥ విద్యాసాగర్ గారు సొంత నిధులు వెచ్చించి సరికొత్త ఆవిష్కారానికి శ్రీకారం చుట్టి జర్నలిస్టులకు, గ్రామీణ ప్రాంత ఆర్.యం.పి లకు ఉచితంగా హెల్మెట్లు అందించడం ఎంతో అభినందనీయం. నా అనుభవం రిత్యా రాష్ట్రంలో మరెక్కడా ఇటువంటి కార్యక్రమం జరుగలేదు. ఇదే స్ఫూర్తిగా మరి కొంతమంది దార్మనికులు స్పందించాలి.

ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ రక్షణ కోసం హెల్మెట్లు ధరించాలని రవాణాశాఖ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు, అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజలను అప్రమత్తం చేస్తున్నా... కార్యాచరణలో సరైన పురోగతి కనిపించకపోగా ప్రమాదాల బారిన పదుతున్నారు. ప్రజలలో నెలకొన్న అవగాహనాలేమి ఇందుకు కారణం ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలు చైతన్య వంతులు కావాలి.

- ఎస్. శివరాం ప్రసాద్

డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ - నెల్లూరు

### డా॥ మనసుకు మారోవైపు...

ఒక డాక్టర్‌గా ఎంతో మందిని కాపాడారు. ఒక వ్యక్తిగా సమాజంలో వారికి ఎంతోకొంత చేయాలని డా॥ విద్యాసాగర్ గారు సంకల్పించారు. **ముందుగా ఆ గొప్ప మనస్సుకు హార్ధికాభినందనలు**

“హెల్మెట్” ధరించండి - ప్రాణరక్షణ పొందండి... అని ఎన్నో అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది ప్రమాదాలకు గురి అవుతున్నారు. వాటిలో ఎక్కువ శాతం తలకు తగిలే గాయాల వలనే కుటుంబాలకు దూరం అవుతున్నారు. అటువంటి ప్రమాదాలను కొంతవరకు అయినా నియంత్రించాలనే ఆలోచనతో వృత్తిరీత్యా అనునిత్యం ద్విచక్రవాహనాలపై అనేక ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్న పాత్రికేయులకు, గ్రామీణ ప్రాంత ఆర్.ఎం.పీలకు ఉచితంగా “హెల్మెట్”లు అందజేయడం ఎంతైనా స్ఫూర్తిదాయకం.

- ఎస్. సుధాకర్

నోడల్ ఆఫీసర్, రోడ్ సేఫ్టి - నెల్లూరు

### అవగాహన పెంచారు.. ఆదర్శంగా నిలిచారు...

నిత్యం వివిధ ప్రాంతాలకు తిరిగి సమాచారం సేకరిస్తు దానిని సంబంధిత విభాగాలకు చేరవేయడంలో శ్రద్ధ కనపరురస్తూ.. జర్నలిజం వృత్తికి అంకితమైన మమ్ములను గుర్తించి ప్రపంచ హెల్మెట్ దినోత్సవం సందర్భంగా ప్రముఖ న్యూరాలజి నిపుణులు డా॥ విద్యాసాగర్ గారు జర్నలిస్టులకు హెల్మెట్‌లను అందించడం వారి దార్శనికతకు తార్కాణం. వారి అధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం

- మురళి, స్టాఫ్ రిపోర్టర్, టి.వి.9 - నెల్లూరు

### శిరోభారం కాదు... శిరస్సుకు రక్షణ

సలహాలతో సరిపెట్టకుండా.... సహాయం చేసి తన దక్షతను చాటారు. డా॥ విద్యాసాగర్ గారు. ప్రపంచ హెల్మెట్ దినోత్సవం సందర్భంగా తన సొంత నిధులతో పాత్రికేయ మిత్రులతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక వైద్య సేవలందిస్తున్న మాకు మా సహచర పి.యం.పి., ఆర్.యం.పి.డబ్ల్యూ.ఎ., సి.పి.డబ్ల్యూ. లకు ఉచితంగా హెల్మెట్లు అందించి సమాజ సేవలో తన వంతు కృషికి శ్రీకారం చుట్టారు. ఇలాంటి సహాయ సహకారాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరుకుంటూ... ప్రయాణాలలో భద్రత నియమాలు... రవాణాశాఖ సూచనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా ప్రాణ రక్షణ పొందుదాం.

-గ్రామీణ వైద్యులు, నెల్లూరు

# వైద్య ఆచార్య



పేరు : డా॥ N. మల్లిఖార్జున రెడ్డి

స్వస్థలం : నెల్లూరు

ఎంబీబీఎస్ : కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్ (1991)

ఎం.ఎస్ : పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ & రీసెర్చ్ - చండీఘర్ (1992-1995)

ఎం.సి.హెచ్ : ఉస్మానియా మెడికల్ కాలేజి, (1997-1999) (Genito Urinary Surgery)

డి.ఎన్.బి.ఇ : నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, న్యూఢిల్లీ (2000) (Genito Urinary Surgery)

ఫెలో : యూరోపియన్ బోర్డ్ ఆఫ్ యూరాలజి (2006)

అనుభవం : Specialist in Keyhole for Kidneys & Bladder, Pediatric Urology & Laser Surgery

ప్రస్తుతం : నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లోని యూరాలజి విభాగం నందు యురాలజీ విభాగాధిపతి.

ఎగ్జామినర్ : ముంబాయి, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ విశ్వవిద్యాయలయాలో

ప్రసంగం : పలు అంతర్జాతీయ, జాతీయ సమావేశాల్లో

సమర్పణ : 40 ఇంటర్నేషనల్ పబ్లికేషన్స్, 5 ఇంటర్నేషనల్ బుక్ చాప్టర్స్.

సభ్యత్వం : అంతర్జాతీయ AUA సభ్యులు, యూరోపియన్ సొసైటి ఆఫ్ పిడియాట్రిక్ యూరాలజిలో సభ్యులు, ఇండియన్ సొసైటి ఆఫ్ పిడియాట్రిక్ యూరాలజి లో సభ్యులు, యూరాలజి సొసైటి ఆఫ్ ఇండియా లో జీవితకాల సభ్యులు, సౌత్ జోన్ యూరాలజి సొసైటీ ఆఫ్ ఇండియా జీవితకాల సభ్యులు.









## నారాయణ వైద్యశాలలోని విభాగాలు

ఆధునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

NAC వారిచే ప్రతిష్ఠాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



పడకలు : 1,440 ప్రత్యేక విభాగాలు : 25

ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,

ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

### స్పెషాలిటీ విభాగాలు

- సాధారణ వ్యాధులు
- శస్త్ర చికిత్సలు
- కీళ్ళు, ఎముకల చికిత్స
- అత్యవసర చికిత్స
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
- చర్మవ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- అనస్థీషియా

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
- ఎండో క్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ సర్జరి
- నియోనెటాలజి

సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)

డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)

డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)

డా॥ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)

డా॥ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)

సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)